ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 21, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# అగ్రహారం శ్రీ జోఢాంజనేయ స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**వేములవాడ,జూన్:ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ జోఢాంజనేయ స్వామివారిని శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు విప్ కు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం



# రాబోయే రోజుల్లో కరీంనగర్ రూపురేఖలు మారుస్తా

కరీంనగర్ బ్యూరో, జూన్ 20 (ప్రజాజ్యోతి ) కేంద్రం నుండి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు భారీ ఎత్తున నిధులు వస్తున్నందున రాబోయే రోజుల్లో కరీంనగర్ రూపురేఖలే మారడం ఖాయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అభివృద్ధిలో కరీంనగర్ ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు. శనివారం ఉదయం కరీంనగర్ లోని జ్యోతినగర్ లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ రూ.67 లక్షల సాధారణ నిధులతో నిర్మించిన డ్రెయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డును కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు, బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయాలని కసితో పనిచేస్తున్నాని తెలిపారు. అందులో భాగంగా కేంద్ర పెద్దలను ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించాన

# కేంద్రంతో సంబంధం లేకుండా.పంట దిగుబడి మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

...ముందుగా ప్రకటించిన 34 రకాల సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలి
-15 వేల రైతు భరోసాను అమలు చేయాలి
-కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి
...మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



# పెద్దపల్లి జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



## ..టీఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 20 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లా విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు నూతన రూపు తీసుకువచ్చి, విద్యార్థుల ప్రవేశాలను గణనీయంగా పెంచడంతో పాటు ఉత్తమ విద్యా ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారు మరియు జిల్లా విద్యాధికారి శ్రీమతి శారద గారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకోవడం పట్ల పెద్దపల్లి టీఎన్జీఓ జిల్లా సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీఓ జిల్లా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారిని ఘనంగా సన్మానించారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



ధర్మారం,జూన్ 20(ప్రజా జ్యోతి న్యూస్):అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం మండలంలోని నంది మేడారం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మాట్లాడుతూ, యోగా సాధన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని పేర్కొన్నారు. యోగా మనిషిని

# వేములవాడ బైపాస్ రోడ్డుకు సరికొత్త వెలుగులు

## – నాణ్యతాప్రమాణాలుపాటించాలన్న మున్సిపల్ చైర్మన్



**వేములవాడ,జూన్,20:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే రహదారుల ఆధునీకరణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, కృషితో పట్టణ బైపాస్ రోడ్డులో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనుల పురోగతిని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బైపాస్ రోడ్డు పొడవునా జరుగుతున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వైరింగ్ పనులను వారు దగ్గరుండి వీక్షించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడా నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతికతతో, నిర్ణీత గడువులోగా పనులన్నీ ముగించి వెలుతురును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. బైపాస్ రోడ్డులో సెంటర్ లైటింగ్ అందుబాటులోకి వస్తే చీకటి కారణంగా జరిగే రహదారి ప్రమాదాలు పూర్తిగా తగ్గుముఖం పడతాయని, వాహనదారులకు మెరుగైన వెలుతురు లభించి ప్రయాణం ఎంతో సురక్షితంగా మారుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలతో పాటు వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో త్వరలోనే ఈ పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని మున్సిపల్ చైర్మన్ వివరించారు.

# సింగరేణిలో జరుగుతున్న చోరీలపై స్వతంత్ర విచారణ జరపాలి

## – మొల్మురి శ్రీనివాస్

**రామగిరి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** సింగరేణి రామగుండం-3 ఏరియాలో జరుగుతున్న వరుస దొంగతనాలపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు, బీజేపీ నేత మొల్మురి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దొంగతనాలకు అసలు కారణాలను గుర్తించకుండా ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టర్లపై రూ. 32 లక్షల రికవరీ విధించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. గత ఆరు నెలలుగా ఆర్జీ-3 ఏరియాలోని పలు గనులు, క్రషర్లు, స్ప్రెడర్లు, స్టోర్లలో కాపర్ కేబుళ్లు, విలువైన సామగ్రి చోరీకి గురవుతున్నప్పటికీ యాజమాన్యం సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. భద్రతా వ్యవస్థ వైఫల్యమే దొంగతనాలకు ప్రధాన కారణమని ఆరోపించారు. చెక్ పోస్టులు, పెట్రోలింగ్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను వెంటనే పునరుద్ధరించాలని, భద్రతా వైఫల్యాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, సమస్య పరిష్కారం అయ్యే వం-కు బీజేపీ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## – నంది మేడారం కోర్టు ఆవరణలో యోగా ఆసనాలు

**ధర్మారం,జూన్ 20(ప్రజా జ్యోతి న్యూస్):**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం మండలంలోని నంది మేడారం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మాట్లాడుతూ, యోగా సాధన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని పేర్కొన్నారు. యోగా మనిషిని మానసిక ఒత్తిడి,రుగ్మతల నుంచి కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని,ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లింగారెడ్డి,ప్రధాన కార్యదర్శి బోట్ల లక్ష్మీ నర్సయ్య,జాయింట్ సెక్రటరీ ఆకారి రాజేశం,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమరపు సంపత్,యోగా అధ్యాపకులు జంగిలి మంజుల,సుధాకర్, కోర్టు సిబ్బంది,పోలీసులు మరియు పలువురు న్యాయవాదులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ వివిధ యోగా ఆసనాలను అభ్యసించి,యోగా ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని సంకల్పించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# వడ్డెపెల్లి రాంచందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అడ్డూరి ప్రవీణ్ కుమార్



**రామగిరి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డెపెల్లి రాంచందర్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ నాయకుడు అడ్డూరి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తోగరి చంద్రయ్య, బుద్ధార్తి బాలయ్యతో కలిసి రాంచందర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. షెడ్యూల్ కులాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం రాంచందర్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజా జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరినట్లు అడ్డూరి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**రామగిరి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ 2026--27 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు స్థానిక సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారని పేర్కొన్నారు. సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టే దిశగా నూతన కార్యవర్గం కార్యాచరణను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రముఖులు, సామాజిక సేవకులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# డైరీ అధ్యక్షుడిగా ఎర్ర పోచయ్య



**ఇల్లంతకుంట జూన్ 20 ప్రజజ్యోతి** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని సిరికొండ గ్రామ కరీంనగర్ డైరీ అధ్యక్షుడిగా శనివారం రోజు ఎర్ర పోచయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుతూ సంస్థ అభివృద్ధికీకృషి చేస్తానని పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిషాౡరానికి కృషి చేస్తానని తెలిపారు నా ఎన్నికకు సహకరించి న డైరెక్టర్లకు పాల ఉత్పత్తి దారుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లోసూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి సతీష్ రెడ్డి పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు

## నర్సరీ, ఎల్.కే.జీ యూ కే.జీ.లలో ఒక సంవత్సరంపాటు పూర్తి ఉచితం విద్య

### జవహర్ నెహ్రూ విద్యాసంస్థల చైర్మన్ ఈశ్వరగారి నరహరి శర్మ



**వేములవాడ,జూన్,20:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లోని జహహర్ లాల్ నెహ్రు విద్యా సంస్థ లో ఎంతో మంది డాక్టర్లకు, ఇంజనీర్లకు ఆఫీసర్లకు విద్య నందించిన జవహర్ నెహ్రూ విద్యాసంస్థలు ప్రారంభించి 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 30వ తేదీ లోగా అడ్మిషన్ పొందగోరే చిన్నారులకు నర్సరీ, ఎల్.కే.జీ యూ కేజీలలో ఒక సంవత్సరం పాటు పూర్తి ఉచితం విద్యను అందించనున్నట్లు జవహర్ నెహ్రూ విద్యా సంస్థల చైర్మన్ ఈశ్వరగారి నరహరి శర్మ ఒక ఒక ప్రకటనలో తెలియ జేశారని మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.

## అగ్రహారం శ్రీ జోఢాంజనేయ స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**వేములవాడ,జూన్:ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ జోఢాంజనేయ స్వామివారిని శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు విప్ కు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులు పాటుపడాలి.

### – డి ఎల్ పి ఓ. దేవికి దేవి.



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 20 ( ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధికి అధికారులు పాటుపడాలని డి ఎల్ పి ఓ. దేవకిదేవి. సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశం మందిరంలో శనివారం రోజున గ్రామపంచాయతీ నూతన పనుల ప్రణాళిక పై . డివిజన్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు .నూతన పనులు గుర్తింపు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కోర్నాల్. పంచాయతీరాజ్ ఏఈ పవన్. విద్యుత్ ఏఈ పెరక శ్రీనివాస్. ఎంపీ ఓ రమేష్ .ఏపీఎం లవ కుమారు. సూపర్డెంట్ శ్రీధరు. సీనియర్ అసిస్టెంట్ రంగు రవి. జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి. 9 మండలాల ఎంపీ ఓలు సెక్రెటరీ .సర్పంచులు. తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 20 ప్రజా జ్యోతి;
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ ప్రాముఖ్యతను వివరించి, యోగ ద్వారా కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యోగా గురువు, గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ విద్యార్థులకు ప్రత్యేక యోగా శిక్షణ అందించారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, క్రమశిక్షణ పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచే పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు దుర్కొంటున్న మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ప్రశాంతతను పొందడానికి అనుసరించాల్సిన యోగాసనాలపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని యోగాభ్యాసం చేశారు. ఈ



సందర్భంగా 8వ తరగతి విద్యార్థి సంపంగి ప్రవీణ్ ప్రదర్శించిన యోగ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అతని ప్రతిభను పాఠశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమం అనంతరం విద్యార్థులు ప్రతిరోజూ యోగ సాధన చేయాలని సంకల్పించారు. కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. యోగ ఆరోగ్యానికి, ఆనందానికి, మానసిక ప్రశాంతతకు ఒమార్గమని పలువురు పేర్కొన్నారు.

## స్వర్ణకారుల కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని ఇల్లంతకుంట తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన మండల స్వర్ణ కార సంఘం



**ఇల్లంతకుంట జూన్ 20(ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఈ రోజు మండల తహసిల్దార్ రాచకట్ల సురేష్ కుమార్ కి ఇల్లంతకుంట మండల సర్ణకార సంఘం మండల అధ్యక్షుడు వెగ్గళ్లం రాధకిషన్, ,ఆధ్వర్యంలో స్వర్ణ కార సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రాధాకిషన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తరువాత మా బతుకులు బాగుపడుతాయని అనుకున్నాము కానీ నానాటికి మా బ్రతుకు దిగజారిపోతున్నాయని కార్పొరేట్ వారు పెద్దయెత్తున పెట్టు బడులు పెడుతూ జ్యువెలరీ షాపులు పెడుతూ మోసపూరిత ఆర్భాటాలు ప్రకటనలు చేస్తూ స్వర్ణకారులను దెబ్బతీస్తున్నారు .అని దయచేసి.మా వినతులు మన్నించి స్వర్ణ కారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు ప్రభుత్వానికి ఈ సందర్భంగా వారు ఈ డిమాండ్లు విధించారు
స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నిర్మించాలి. జి.ఓ 272ను రద్దు చేసి పటిష్టంగా అమలు పరిచి దొంగ బంగారం రికవరీల నుండి కాపాడాలని. ప్రభుత్వం 50సంవత్సరల దాటిన స్వర్ణ కారుల వారికి గీత నేత కార్మికులకు ఇస్తున్న విధంగా మాకు కూడా 5.000వేల రూపాయలు పింఛన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం మంజూరు చెయ్యాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో స్వర్ణ కారుల సభ్యులు.. మారుపక అనిల్ కుమార్. అనుపురం చిరంజీవి, చిలుముల రమేష్, కట్ట రవీంద్ర చారీ,వెగ్గళ్లం శ్రీను, వెగ్గళ్ల విజయ్, పరిపూర్ణ చారి,

## 23న రాష్ట్రవ్యాప్త పాఠశాల బంద్ విజయవంతం చేయాలి: ఏబీవీపీ

**కరీంనగర్ టౌన్,జూన్ 20 (ప్రజాజ్యోతి )** ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాల నియంత్రణ తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 23న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త పాఠశాల బంద్‌ను విజయవంతం చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్యాల రాకేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను క్రమంగా తగ్గించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలని, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతి, రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందించే విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు నియమ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, పాఠశాలల ద్వారానే పాఠ్యపుస్తకాల విక్రయాలు జరుపుతున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానం ను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని కూడా ఆయన కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల బంద్ నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సహకరించాలని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏబీవీపీ నగర కార్యదర్శి యోగేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకాష్, విగ్నేష్, సాయిరాజ్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో కరీంనగర్ రూపురేఖలు మారుస్తా

## – కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్





**కరీంనగర్ బ్యూరో, జూన్ 20 (ప్రజాజ్యోతి )** కేంద్రం నుండి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు భారీ ఎత్తున నిధులు వస్తున్నందున రాబోయే రోజుల్లో కరీంనగర్ రూపురేఖలే మారడం ఖాయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అభివృద్దిలో కరీంనగర్ ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు. శనివారం ఉదయం కరీంనగర్ లోని జ్యోతినగర్ లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ రూ. 67 లక్షల సాధారణ నిధులతో నిర్మించిన డ్రెయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డును కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు, బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయాలని కసితో పనిచేస్తున్నాని తెలిపారు. అందులో భాగంగా కేంద్ర పెద్దలను ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించాను. ఫలితంగా కేంద్రం నుండి రూ. 840 కోట్లు నిధులు తీసుకోచ్చానని అన్నారు. యూసిఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలే మార్చబోతున్నాం. డంపింగ్ యార్డు కోసం కూడా రూ. 80 కోట్లు విడుదలయ్యాయని పేర్కొన్నారు . నిధుల్లేక గతంలో కరీంనగర్ కార్పొరేటర్లు పడ్డ కష్టాలు తెలుసునని ఈసారి పుష్కలంగా నిధులొస్తున్నాయన్నారు. గతంలోనూ రూ. 900 కోట్ల స్మార్ట్ సిటీ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశామని, అమ్రుత్ 1, 2 ద్వారా రూ. 277 కోట్లు ఖర్చు చేశా మన్నారు శివారు ప్రాంతాలను కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కరీంనగర్ సిటీలో పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తా. అంతిమంగా రాష్ట్రంలోనే కరేంనగర్ కార్పొరేషన్ ను మోడల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతా.”అని పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఏడేళ్లలో రూ. 22 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. “శాతవాహన కాలేజీకి 12బి హోదా తీసుకొచ్చిన. లా కాలేజీ మంజూరు చేయించిన. ఎస్సారార్ కాలేజీకి అటానమస్ హోదా తెచ్చిన. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి నిధులు తెచ్చిన. జమ్మికుంట స్టేడియం నిర్మాణం కోసం నిధులు తెచ్చిన. సీఎస్సార్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్స్ అందించిన. ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందించిన. త్వరలోనే మళ్లీ టెన్త్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందిస్తా.”అని పేర్కొన్నారు.

# పెద్దపల్లి జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ..టీఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 20 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు నూతన రూపు తీసుకువచ్చి, విద్యార్థుల ప్రవేశాలను గణనీయంగా పెంచడంతో పాటు ఉత్తమ విద్యా ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారు మరియు జిల్లా విద్యాధికారి శ్రీమతి శారద గారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకోవడం పట్ల పెద్దపల్లి టీఎన్జీఓ జిల్లా సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీఓ జిల్లా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారిని ఘనంగా సన్మానించారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు వారు చేసిన కృషి ప్రశంసనీయమని సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్, స్వప్న, కలెక్టరేట్ వింగ్ అధ్యక్ష కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, కోశాధికారి రామచంద్రం, అలాగే శిల్పా, సౌమ్య, రామదేవి, స్వప్న, ప్రవీణ్, సంతోష్, ప్రచేతన్ తదితర టీఎన్జీఓ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాకు మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పురస్కారాలు తీసుకురావాలని కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారిని సంఘ ప్రతినిధులు ఆకాంక్షించారు.

## అక్రమ కేసులతో మా కుమారుడిని జైలుకు పంపారు

### తల్లిదండ్రుల ఆరోపణ



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 20 ప్రజా జ్యోతి;** జిల్లాలో స్థానికంగా సంచలనం రేకెత్తించిన ఈర్ల సురేందర్ కొడుకు బావిలో పడి చనిపోయిన ఘటన లో, మా అబ్బాయి సాయి చరణ్ ను అక్రమంగా కేసులు నమోదు చేసి జైలు కు పంపించారని అతని తల్లిదండ్రులు కుక్క రవి, అనురాధ ఆరోపించారు. శనివారం జిల్లా న్యాయస్థానం వద్ద తల్లిదండ్రుల మీడియాతో మాట్లాడారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఈర్ల సురేందర్ కుమారుడు సుమారు ఏడు నెలల క్రితం బంధంపల్లి వద్ద బావిలో పడి మృతి చెందాడని తెలిపారు. ఆ ఘటనకు సంబంధించి తమ కువారుడు సాయి చరణ్‌కు ఎలాంటి సంబంధం లేకపోయినా, సురేందర్ తన ప్రభావాన్ని ఉపయోగించి తప్పుడు కేసులు నమోదు చేయించారని వారు ఆరోపించారు. “మా కుమారుడిని అనా ్యయ ంగా, అక్రమంగా కేసుల్లో ఇరికించి ఈరోజు జైలుకు పంపించారు. రాజకీయ, ఆర్థిక పలుకుబడితో ఎన్ని కేసులు పెట్టినా మాకు న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది. రానున్న రోజుల్లో న్యాయస్థానం నిజానిజాలను వెలికితీసి న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాం” అని సాయి చరణ్ తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## కూలిలతో కలిసి భోజనం చేసిన పొన్నం సునీత అనిల్‌గౌడ్



**తిమ్మాపూర్, జూన్ 20 ( ప్రజాజ్యోతి ) :-** కూలిలతో పని చెయించడం గొప్ప కాదు వారి శ్రమను గుర్తించడం అంతకన్నా గొప్ప శ్రమైక జీవన సౌందర్యలో ఉన్న ఆనందం ఎందులోనూ ఉండదు. మండుటెండలో రెక్కలు ముక్కలు చేసుకుని, ఉపాధి కూలీల శ్రమను గుర్తించిన మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనీల్‌గౌడ్ వారికి శనివారం భోజన ఆతిథ్యం ఏర్పాటు చేశారు. గ్రామంలో వంద రోజుల పని చేసి గ్రామానికి ఉపయోగపడే వేపుంట చెరువులో ఫిష్‌పాండ్ తవ్వకం పనులు పూర్తి చేయడంతో ఉపాధి హామీ కూలీలకు స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ భోజనాలు ఏర్పాటు చేశారు. చేపల పెంపకం కోసం కొలను నిర్మాణం వేగంగా ముగించిన కూలీలను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. వారి కష్టాన్ని గుర్తించి ఈ భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు వారందరికీ సర్పంచ్ భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. వారితో ముచ్చటించారు. కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఎండ వేడిమి నుంచి కూలీలు జాగ్రత్తగా ఉండాలని సర్పంచ్ సునీత అనిల్ గౌడ్ సూచించారు. తగినంత నీరు తాగడం, నీడలో విశ్రాంతి తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్ నాయకులు ధరిపెల్లి రమేష్, పార్నాంధీ సంపత్, కోలకని మల్లేష్, కెమెరా రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 24న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

### .. జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె. శ్రీధర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -20 ప్రజా జ్యోతి;** జూన్ 24న పెద్దపల్లి ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎం.బి.బి.ఎస్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ కి వేతనం రూపాయలు 52,351 ఉంటుందని ,ఇతర వివరాలకు 9492457809, 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమ పితామహుడు జయశంకర్ సార్
## విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు



వేములవాడ, జూన్ 20: ప్రజాజ్యోతి. తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పరితపించిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని, ఆయన భావజాల వ్యాప్తి, పట్టుదల, త్యాగాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలకపాత్ర పోషించాయని, జయశంకర్ సార్ 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లా (నాటి వరంగల్) ఆత్మకూరు మండలం అక్కంపేటలో జన్మించారని, 1952 నాటి ముల్కీ ఉద్యమం నుండి మొదలుకొని, 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ప్రతి దశలోనూ తన గళాన్ని వినిపించారని, తెలంగాణ ప్రాంతానికి నీటిపారుదల, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రజలకు వివరించారని, చిన్న రాష్ట్రాల వల్లనే అభివృద్ధి సాధ్యమని సార్ నమ్మారని, కాకతీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా పనిచేశారని, విద్యావేత్తగా ఎంతోమంది విద్యార్థులను భావజాల స్ఫూర్తితో తీర్చిదిద్దారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, రాజకీయ సమానత్వం కోసం పోరాడారని, 2011 జూన్ 21న తుదిశ్వాస విడిచారని, తెల ంగాణ ప్రజల హృదయాలలో "తెలంగాణ జాతిపిత"గా ఆయన ఎప్పటికీ చిరస్మరణీయులు'అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవన విధానానికి సాధనం యోగా




మంథని, జూన్ 20 (ప్రజాజ్యోతి): ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగ ఒక సాధనం వంటిదని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూ ఏసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చాట్ల పరిశయ్య అన్నారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని, ప్రతిరోజు యోగా సాధనం చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగా ఆసనాల సాధన ను అధ్యాపకులతో కలిసి విద్యార్థులు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, కృష్ణ, అధ్యాపకులు శేఖర్, బోధనేతర సిబ్బంది సుధాకర్, రాజు, దుర్గరాజు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రంతో సంబంధం లేకుండా.పంట దిగుబడి మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**...ముందుగా ప్రకటించిన 34 రకాల సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలి**

**-15 వేల రైతు భరోసాను అమలు చేయాలి**

**-కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి**

**...మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి ప్రతినిధి జూన్ 20 ప్రజా జ్యోతి; గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఆ హామీలను పూర్తిగా విస్మరిస్తూ రాష్ట్ర రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేస్తోందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రస్తావించారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతు భరోసాను మూడుసార్లు పూర్తిగా ఎగ్గొట్టి, రెండు పర్యాయాలు 2 ఎకరాలకే పరిమితం చేసిందన్నారు. రైతులు వ్యవసాయ పనుల కోసం పెట్టుబడులు సమకూర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అలాగే రైతు బీమా పథకం అమలులోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సంవత్సరం రైతు బీమా ప్రీమియంను సకాలంలో చెల్లించకపోవడంవల్ల ఇటీవల మరణించిన వేలాది రైతుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కుటుంబాలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. సన్న రకం వడ్లకు బోనస్ చెల్లింపు విషయంలోకూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలో వచ్చిన తర్వాత 34రకాల సన్న వడ్లను పండిస్తేనే బోనస్ ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఆ 34 లోనుండి కేవలం పంట దిగుబడి తక్కువగా వచ్చే 7 రకాల వరిని మాత్రమే పండించాలని షరతులు విధిస్తోందన్నారు. జై శ్రీ రామ్ రకం ఎకరాకు 15నుండి 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని పేర్కొన్నారు. రైతు బోనస్ ను కూడా రానున్న రోజుల్లో క్రమంగా తగ్గించుకొని పూర్తిగా స్వస్తి పలికేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వరి పంట దిగుబడిని మొత్తం కొనడం లేదననే సాకుతో వరి సాగును తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ భారాన్ని తప్పించుకోవాలని చూస్తోందన్నారు. రానున్న ఖరీఫ్ సీజర్లకు ముందే ప్రభుత్వము వరి పంటను కొనుగోలు చేయలేమని చెబుతున్న తీరుకు రాష్ట్రంలోని 70లక్షల మంది రైతులు ఆలోచనలో పడ్డారని పేర్కొన్నారు. యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. పెంచిన యూరియా ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు పదివేల కోట్లతో పంట దిగిబడినంత కొనవచ్చు అని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఆదిశగా ఎందుకు ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వమే 12,000 కోట్లను వెచ్చించి రైతాంగం పండించిన వరి పంట అంతాకూడా కొనుగోలు చేసిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్ని అడ్డంకులు ఎదురైనా రైతు పెట్టుబడి సహాయాన్ని అందించిందని, రైతు బీమా ప్రీమియంను సకాలంలో చెల్లించి మరణించిన ఎంతోమంది రైతు కుటుంబాలకు ఆసరాగా నిలిచిందన్నారు. ఏనాడు ఎరువుల కొరత రాకుండా అవసరం ఉన్నన్ని మేర యూరియా కాంప్లెక్స్ ఎరువులను అందించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలవేళ రైతులకు అనేక రకాల హామీలు ఇచ్చి వాటిని ఈ రెండున్నర ఏళ్ల పాలలోనే పూర్తిగా విస్మరించి ందన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు, ఆచరణలో మాత్రం రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని, రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతు బీమా బకాయిలను చెల్లించాలని, సన్న రకం వడ్ల బోనస్ విషయంలో రైతులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతాంగం తో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నూనేటి సంపత్, స్రవంతి మోహన్ రావు, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, పారుపల్లి గుణపతి, కూకట్ల గోపి, వెన్నం రవీందర్, మోబిన్, పెంచల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, సలేంద్ర రాములు, ఫకీర్ యాదవ్, దీకొండ భూమేష్, అనుముల బాపూరావు, కాల్వల ఒదన్న, రేవెల్లి తిరుపతి, మియాపూర్ శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్, గండె మల్లికార్జున్, తిప్పారపు దయాకర్, ఆరెపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్పీ కాల్వ ఆక్రమణపై కు కలెక్టర్ ఫిర్యాదు

## - రూ.25 లక్షల ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం జరిగిందని ఆరోపణ



ధర్మారం, జూన్ 20(ప్రజా జ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో ఎస్ఆర్ఎస్పీ డీ-83-13ఎల్ సీసీ కాల్వ ఆక్రమణకు గురైందంటూ గ్రామానికి చెందిన దాడి సదయ్య, ముత్యాల చంద్రశేఖర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ముదాం శ్రవణ్ కుమార్ కాల్వ లైనింగ్‌ను ధ్వంసం చేసి సుమారు 600 మీటర్ల మేర ఆక్రమణకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. ఈ విషయమై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాల్వ పరిధిలో వ్యవసాయ బావిని తవ్వి సాగు కార్యకలాపాలు నిర్వహిస్తున్న కారణంగా పరివాహక ప్రాంత రైతులకు సాగునీటి సరఫరా సక్రమంగా అందడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అలాగే కాల్వ లైనింగ్ ధ్వంసం కారణంగా ప్రభుత్వానికి చెందిన సుమారు రూ. 25 లక్షల విలువైన ఆస్తులు నష్టపోయినట్లు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను ఆక్రమణల నుంచి రక్షించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కాల్వ లైనింగ్ ధ్వంసానికి సంబంధించిన ఫోటోలను ఫిర్యాదుతో పాటు జతచేసి సంబంధిత అధికారులకు అందజేసినట్లు దాడి సదయ్య తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# యూరియా సరఫరాలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**: ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**
**..యూరియా బుకింగ్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలిలి**
**..బోనస్ పొందాలంటే ప్రభుత్వం గుర్తించిన ఏడు వరి రకాలనే సాగు చేయాలి**
**జిల్లాలో యూరియా కొరతకు తావులేదు**
**...యూరియా బుకింగ్ యాప్‌పై డీలర్లు, వ్యవసాయ అధికారులు, రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-20 ప్రజా జ్యోతి;** యూరియా సరఫరాలో యాప్ ఆధారిత విధానాన్ని అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి తో కలిసి యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై ఎరువుల డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, రైతులు యూరియా కొనుగోలులో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో పెద్దపల్లి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను రబీ పంట కాలంలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించగా వారు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు. గత రబీ సీజన్‌లో జిల్లాలో 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను పొందాలంటే రైతులు బీపీటీ, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్-44, 1638, 7715 అనే ఏడు సన్నా వరి రకాలనే సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సిద్ధంగా ఉంచామని, రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులు, డీలర్లను ఆదేశించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జూన్ 30 నుంచి రైతు భరోసా ఖరీఫ్ నిధులు విడుదల కానున్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష పురోగతి సాధించామని, గత రెండున్నర సంవత్సరాల్లో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత ఖరీఫ్ సీజన్‌లో అధికారులు, డీలర్లు, రైతుల సహకారంతో జిల్లాలో యూరియా సమస్య తలెత్తలేదని, అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం జరిగిందని, ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో 26 వేల మెట్రిక్ టన్నుల అవసరం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉండగా, వారం రోజుల్లో మరో 4 వేల మెట్రిక్ టన్నులు రైల్వే ద్వారా చేరనున్నాయని, అదనంగా ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి మరో 2 వేల మెట్రిక్ టన్నుల సరఫరా అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో యూరియా కొరతకు అవకాశం లేదని, అంతర్గత సరఫరా వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ-పాస్ యంత్రాల ద్వారానే యూరియా విక్రయాలు జరగాలని, మండలాల వారీగా అవసరమైన నిల్వలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. యాప్ ద్వారా ఎక్కడి నుంచైనా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించామని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిరోజూ బుకింగ్‌లను పర్యవేక్షించాలని తెలిపారు. రైతులకు అవసరానికి మించి యూరియా అందకుండా, ఎవరూ ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాప్‌కు సంబంధించిన సమస్యలు తలెత్తిన వెంటనే 8 నుంచి 10 గంటల్లో పరిష్కరించాలని, జిల్లాలో ఆందోళనతో అధిక కొనుగోళ్లు జరగకుండా అధికారులు, డీలర్లు రైతులతో సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. గత సీజన్‌లో అక్రమాలకు పాల్పడిన కొన్ని దుకాణాలపై చర్యలు తీసుకున్నామని, ఈసారి ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా కేవలం యాప్, ఈ-పాస్ విధానంలోనే యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎరువుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపాదేవికి ఘన నివాళి

**గంగాధర జూన్ 20: (ప్రజా జ్యోతి):** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి 2వ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గంగాధర ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 260 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో జిల్లాపరిషత్ పాఠశాలలో చదివి మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు మొదటి టాపర్ కురిక్యాల గ్రామానికి చెందిన కె. శ్రీజ రూ. 6 వేలు, రెండవ టాపర్ బూరుగుపల్లె గ్రామానికి చెందిన బి. సంజనకు రూ. 4 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపద్యాయురాలుగా పని చేసిన రూపదేవి అందరికి నాణ్యమైన విద్య అందాలని కోరుకునేదని, ఆమె ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తయారు చేయడంలో తన మార్క్ చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు



ముద్దం నగేష్, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సర్పంచ్ లు వేముల భాస్కర్, రేండ్ల శ్రీనివాస్, బీర్ల ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సర్పంచ్లు బాస వేణి శ్రీనివాస్, లింగాల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, రాచమల్ల భాస్కర్, సంపత్, రేండ్ల రాజిరెడ్డి, దూలం వీరేశం, మేర్గ కొండయ్య, గుజ్జుల బాపురెడ్డి, కోలేపాక స్వామి, ఆరె రాజశేఖర్, ప్రవీణ్ రెడ్డి, కడారి కనకయ్య, చిందం ఆంజనేయులు, దానే ఓదెలు, దాతు అంజి, పెంచాల చందు, ముచ్చె శంకరయ్య, కొలపురి లక్ష్మణ్, తాళ్ల శ్రీనివాస్, తాళ్ల సురేష్, ప్రేమ్, శ్రీకాంత్, తోట సంధ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శూద్రుల అభ్యున్నతికి రేవంత్ కృషి అభినందనీయం

**: కొంకటి లింగమూర్తి**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 20 ప్రజా జ్యోతి;** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శూద్రులు, వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం అభినందనీయమని శూద్ర కులాల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొంకటి లింగమూర్తి అన్నారు. యంగ్ ఇండియా స్కూల్ కిడ్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగాన్ని ఆయన స్వాగతించారు. దేశాన్ని పాలించే నాయకులుగా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించడం రేవంత్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. కుల వివక్షను రూపుమాపే లక్ష్యంతో సమీకృత గురుకులాలను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశంలో విశేష మార్పులు తీసుకువచ్చారని, వందలాది అంబేద్కర్లు తయారైతే సమాజంలో మరింత మార్పు సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పడం గొప్ప ఆలోచన అని అన్నారు. శూద్ర వర్గాలకు చెందిన వ్యక్తిగా రేవంత్ రెడ్డి సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఆయనకు శూద్ర సమాజం అండగా నిలుస్తుందని లింగమూర్తి తెలిపారు.

# కొండపాకలో ఉచిత మగ్గం వర్క్స్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**వీణవంక, జూన్ 20 (ప్రజాజ్యోతి)** వీణవంక మండలంలోని కొండపాక గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ -ఇండియా నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ బీసీఐ ప్రాజెక్ట్ మరియు ఎస్బిఐ ఆర్ ఎస్ ఈ టి ఐ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నెలరోజుల మగ్గం వర్క్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీఐ క్లస్టర్ కోఆర్డినేటర్ మహేందర్ మాట్లాడుతూ రైతు కుటుంబాల జీవనోపాధి పెంపొందించేందుకు వివిధ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామంలో నిర్వహించిన సర్వే ఆధారంగా మహిళల ఆసక్తులకు అనుగుణంగా మగ్గం వర్క్స్ శిక్షణను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రామ సర్పంచ్ వీరస్వామి మాట్లాడుతూ బీసీఐ, ఎస్బిఐ ఆర్ఎస్ ఈ టి ఐ కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. బీసీఐ జెండర్ ఎక్స్‌పర్ట్ సౌజన్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించాలని అన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ రవిప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు, యువతకు వివిధ ఉపాధి ఆధారిత శిక్షణలు అందిస్తున్నామని, శిక్షణ అనంతరం స్వయం ఉపాధి అవకాశాలపై కూడా మార్గనిర్దేశం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ దాట్ల మంగ, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, హెడ్‌మాస్టర్ రాజయ్య, బీసీఐ అసిస్టెంట్ మేనేజర్ మల్లేష్, సిబ్బంది, శిక్షకులు, లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళ సర్పంచ్ ని సన్మానించిన కేంద్ర మంత్రి

- కరీంనగర్ జిల్లా కి గర్వించదగ్గ సమయం
- గ్రామలే దేశానికి పట్టుకొమ్మలు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్



రామడుగు,జూన్(ప్రజా జ్యోతి): ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆత్మనిర్భర్ మహిళ పంచాయత్ పోటీలో దేశవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించిన పార్లమెంట్ పరిధిలోని రామడుగు మండలం లో కొరటపల్లి గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ కేంద్ర హోం శాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాలు వెల్లివిరిశాయి. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని తమ హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశారు. ఈ విజయం కొరటపల్లి గ్రామానికి విశిష్ట గుర్తింపును తీసుకువచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారం తోనే ఇంతటి ఘన విజయాన్ని సాధించామని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి దేశంలో నే ఉత్తమ గ్రామ పంచాయితీ గా ఆదర్శంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. దేశంలోనే మా గ్రామానికి ప్రథమ స్థానం ఫస్ట్ ప్రైజ్ మా సర్పంచ్ సాధించినందుకు గ్రామ ప్రజలందరు కూడా మాట్లాడుతూ గర్వపడతా ఉన్నాం. ఇకముందు ఎన్నో విజయాలు దక్కాలని ఈ సందర్భంగా ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ వివిధ కుల సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన



గంగాధర జూన్ 20: (ప్రజా జ్యోతి): మండలం మధురనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని ఏఈఓ గోవర్ధన్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు, సన్నరకాల ఎంపిక, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలు, యూరియా వినియోగం తగ్గింపు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేముల భాస్కర్, ఉపసర్పంచ్ తూము రాజ్కుమార్, కార్యదర్శి పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా 'డాన్ టు డస్క్' సేవా కార్యక్రమాలు



కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 20 (ప్రజాజ్యోతి):- వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్ లో భాగంగా, వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ (3102) వారి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో రోజంతా (సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు) విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**ఘన స్వాగతం – దైవ దర్శనం:** కోతిరాంపూర్ లోని గిద్దె పెరుమాళ్ల స్వామి దేవాలయంలో ఉదయం 9:30 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, పరిశీలకులుగా విచ్చేసిన వాసవి క్లబ్ ప్రముఖులు ఎం . ఉపేందర్, జైన అర్చన రాజ్ లకు క్లబ్ సభ్యులు పూలమాలలు, బొకేలు, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో స్వామివారి దైవదర్శనం చేయించారు. రోజంతా సాగిన వైవిధ్య భరిత సేవలు:పరిశీలకుల సమక్షంలో క్లబ్ తరఫున కరీంనగర్ లో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు:అత్యవసర బోర్డుల ఏర్పాటు: పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలకు ఉపయోగపడే అత్యవసర ఫోన్ నెంబర్లు, రక్తం కావలసినప్పుడు సంప్రదించాల్సిన రక్తదాతల వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. గోసేవ: స్థానిక గోశాలలో గోవులకు గ్రాసాన్ని అందజేశారు. బెంచ్ బహూకరణ: గిద్దె పెరుమాళ్ల దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సిమెంట్ బెంచ్ను ఏర్పాటు చేశారు. వృద్ధాశ్రమానికి సాయం: మానేరు బ్రిడ్జి వద్ద గల వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అవసరమైన మెడికల్ కిట్లను అందజేశారు. ప్రతిభా పురస్కారాలు: కోతిరాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 15 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, నోట్బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. సంస్థాగత సేవలు: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారికి 3 కేసీజీఎఫ్ లు, 3 మిడ్కాన్ రుసుములను చెల్లించారు. అలాగే ఐదుగురు నూతన సభ్యులను క్లబ్ లోకి చేర్చుకోగా, ఐదుగురు విశిష్ట వాలంటీర్ల పేర్లను నామినేట్ చేశారు. పరిశీలకుల ప్రశంసలు:క్లబ్ పెద్దలు వి ఎన్ ఎం ఉపేందర్, జైన అర్చన రాజ్ లు క్లబ్ నిర్వహించిన సేవా రికార్డులను, ఫోటో ఆల్బమ్లను సమగ్రంగా పరిశీలించారు. క్లబ్ అందిస్తున్న సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తూ, భవిష్యత్తుకు తగు సూచనలు చేశారు. రికార్డులపై "వెరీ గుడ్, ఎక్సలెంట్" అని రాస్తూ క్లబ్ సభ్యులలో మరింత ఉత్తేజాన్ని నింపారు. కృతజ్ఞతలు: ఈ కార్యక్రమ విజయవంతం కావడానికి సహకరించిన క్లబ్ రీజనల్ చైర్పర్సన్ రాచమల్ల గాయత్రి, జోనల్ చైర్పర్సన్ కాసనగోట్టు వజ్రలక్ష్మి లకు క్లబ్ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిట్టిమల్ల సత్యనారాయణ, కోశాధికారి పైడ రవి, పూర్వాధ్యక్షులు కాముని తిరుమలేష్ గుప్తా, యాంసాని అశోక్ లతో పాటు క్లబ్ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పూర్వ విద్యార్థుల సంఘం నుంచి రూ.14 వేల విరాళం




ధర్మారం,జూన్ 20 (ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం రూ. 14 వేల విరాళాన్ని అందజేసింది. ఈ నిధులతో కళాశాలకు అవసరమైన 2000 లీటర్ల సామర్థ్యం గల నూతన నీటి ట్యాంకును అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు మాట్లాడుతూ, తాము చదివిన కళాశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ముందుంటామని చెప్పారు. పూర్వ విద్యార్థుల సంఘం అందించిన ఈ నీటి ట్యాంకు మా కళాశాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రిన్సిపల్ అనంత రామకృష్ణ కొనియాడారు. పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులకు ప్రిన్సిపాల్ అనంత రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి గొల్ల హేమంత్, కోశాధికారి కల్వల నాగరాజు, సభ్యులు జొజ్జి రాంచందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం - జడ్జి సరిత

### - లోక్ అదాలత్ లో 201 కేసుల పరిష్కారం




ధర్మారం,జూన్ 20 (ప్రజా జ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారంలోని జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సివిల్ జడ్జి మట్ట సరిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్ అదాలత్లో మొత్తం 201 కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. ప్రజలు తమ వివాదాలను సుదీర్ఘ న్యాయ ప్రక్రియకు వెళ్లకుండా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీమార్గం ద్వారా సమయం, ధనం, శ్రమ ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు సంతృప్తికరమైన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రాజీమార్గమే రాజమార్గం అని సూచించారు. కోర్టుల్లో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసులను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం ద్వారా త్వరితగతిన న్యాయం పొందవచ్చని జడ్జి మట్ట సరిత అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొట్ల లక్ష్మీ నర్సయ్య, జాయింట్ సెక్రటరీ ఆకారి రాజేశం, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమారపు సంపత్, లోక్ అదాలత్ సభ్యులు పురాణం సందీప్ కుమార్, బిసవేణి మల్లీశ్వరి, రావుల రజిత, బల్ల సరిత, వేంపల్లి ప్రకాష్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## వీణవంక పోలీసుల ఆధ్వర్యంలో ఇసుక, వ్యవసాయ ట్రాక్టర్లపై ప్రత్యేక తనిఖీలు



వీణవంక , జూన్ 20 ( ప్రజాజ్యోతి ) ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఇసుక మరియు వ్యవసాయ ట్రాక్టర్లపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. జమ్మికుంట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి కోటి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో ట్రాక్టర్ల వాహన పత్రాలు, రేడియం/రిఫ్లెక్టివ్ సేఫ్టీ స్టిక్కర్లు, ఇతర భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా భద్రతా స్టిక్కర్లు, అవసరమైన పత్రాలు లేని 13 ఇసుక రవాణా ట్రాక్టర్లను గుర్తించి చట్టప్రకారం జరిమానాలు విధించారు. అలాగే ఒక మైనర్ డ్రైవర్ ట్రాక్టర్ నడుపుతుండగా పట్టుకొని చర్యలు తీసుకున్నారు. నిబంధనలు పాటించని వాహనాలకు పోలీసుల ఆధ్వర్యంలో సేఫ్టీ స్టిక్కర్లు అంటించి, డ్రైవర్లు మరియు వాహన యజమానులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# తండ్రి మందలింపుతో యువకుడు ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం, జూన్ 20, ప్రజాజ్యోతి:** కరీంనగర్ నగరంలో ఓ విషాద ఘటన చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓ యువకుడు తండ్రి మందలింపుతో మనస్తాపానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కలకలం రేపింది. కరీంనగర్ టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహమ్మద్ అహమద్ (19) తన కుటుంబంతో కలిసి కరీంనగర్‌లో నివాసం ఉంటున్నాడు. నగరంలోని ఓ చికెన్ సెంటర్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గత కొన్ని రోజులుగా అతను విధులకు హాజరుకాకుండా నగరంలో జులాయిగా తిరుగుతున్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. ఈ క్రమంలో కుమారుడి ప్రవర్తనపై ఆందోళన చెందిన తండ్రి ఇర్ఫాన్ అతడిని మందలించాడు, తండ్రి మాటలకు మనస్తాపానికి గురైన మహమ్మద్ అహమద్ శనివారం ఇంట్లోని గదిలోకి వెళ్లి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతడిని కిందకు దించి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించా రు. సంఘటనపై సమాచారం అందుకున్న కరీంనగర్ టూ టౌన్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఇర్ఫాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు,

## వేములవాడ మున్సిపాలిటీలో పట్టణ ప్రగతి పనులపై చైర్మన్ సుదీర్ఘ సమీక్ష

### – గడువులోగా నక్షా సర్వే పూర్తి చేయండి..
### మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదేశం



**వేములవాడ, జూన్, 20: ప్రజాజ్యోతి.** అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని అధికారులకు సూచన పెన్షన్ ఐ–ఆప్షన్ అథెంటికేషన్‌కు సోమవారమే ఆఖరి గడువు: మున్సిపల్ చైర్మన్ రానున్న వనమహోత్సవాన్ని అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం పట్టణ ప్రగతి పనులపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్ సంయుక్తంగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో సాగుతున్న నక్షా సర్వే పురోగతి, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు, పెన్షన్ ఐ–ఆప్షన్ అథెంటికేషన్, వనమహోత్సవం కార్యక్రమాలపై వార్డు అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు. ?ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. నక్షా సర్వేలో భూములు, ఆస్తుల వివరాల నమోదులో అత్యంత ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలన్నారు. సాంకేతిక సమస్యలను అధిగమిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వేను వేగవంతం చేయాలని మేనేజర్ సంపత్ రెడ్డిని ఆదేశించారు. అలాగే, నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని, దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ నిధులు సకాలంలో చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. పెన్షన్ ఐ–ఆప్షన్ అథెంటికేషన్ ప్రక్రియకు సోమవారమే చివరి తేదీ అని, ఆలోగా అర్హులందరికీ అథెంటికేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం, రానున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, నక్షా సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పెన్షన్ ప్రక్రియల్లో ఎలాంటి అలసత్వాన్ని వహించవద్దని పేర్కొన్నారు. వేములవాడ మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, వార్డు అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## పదిరా, కోరుట్లపేట గోదాములకు భూమి పూజ.....

### – కేకే మహేందర్ రెడ్డి



ఎల్లారెడ్డి పేట జూన్ 20( ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డి పేట మండలంలోని కోరుట్ల పేట, పదిర గ్రామాలలో ఐకెపి 30 లక్షలు గోదాములకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సహారా బేగం ,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్లు మేడిపల్లి దేవానందం జ్యోతి, సర్పంచ్ల ఫోరం కన్వీనర్ దొమ్మాట నరసయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణికి నివాళులు



**చొప్పదండి, జూన్ 20 (ప్రజాజ్యోతి):** చొప్పదండి శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ రూపాదేవి 2వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజామపురం చందు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి నిధులు మంజూరు



**కొనరావుపేట, జూన్.20(ప్రజా జ్యోతి)** కొనరావు పేట మండల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు కొనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం తెలిపారు. మండల కేంద్రంలోని ఐకెపి గోదాం నిర్మాణానికి 30 లక్షలు మంగళ పల్లె లో మహిళ స్వశక్తి సంఘ భవన నిర్మాణానికి 10 లక్షలు అలాగే ఎగ్లాస్పూర్ లో ఇందిరా మహిళా స్వశక్తి భవనానికి 10 లక్షలు నిధులు మంజూరైనాయని అన్నారు. నిధులు మంజూరు కై కృషిచేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మరియు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాణిస్తున్న రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల

### – సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు



**రామగిరి జూన్ 20 (ప్రజాజ్యోతి) :** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల చదువుల ఫలితాల్లో అత్యుత్తమంగా రాణిస్తుందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవడం లేదనడానికి నిదర్శనంగా రత్నపూర్ ప్రభుత్వ పాఠశాల నిలుస్తుందని, ప్రాథమిక పాఠశాల అయినప్పటికీ 180 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడం గొప్ప విషయం అన్నారు. నూతనంగా చేరిన విద్యార్థులకు విద్యాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి, విద్య పట్ల ఆసక్తి పెంపొందించేలా సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్యామ్, ఉపాధ్యాయులు కనకం స్వామి, ఎ. మురళి, కె. రాజమౌళి, తిరుపతి, శ్రీకాంత్, ఓదెలు, లక్ష్మణ్, లావణ్య, రవళి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ నక్షా కార్యక్రమం కు సహకరించండి కమిషనర్

**వేములవాడ,జూన్,20:ప్రజా జ్యోతి.**వేములవాడ మునిసిపల్, కమిషనరు పరిధిలో నిప్రజలు మీకు ప్రభుత్వంనుండి వచ్చేపెన్షన్ అప్డేట్చేయుట కొరకు(పేసి యల్,రికజ్ఞానేషన్ )ముఖము ఆధారిత గుర్తింపుకొరకుతేదీ 22.6.2026 సోమవారం ఆఖరి తేదికావునము నిసిపల్కార్యాలయంలోనమోదుచేసుకోగలరు. మీ డిజిటల్మ్యావి ంగ్ చేయుట కొరకు మీ ఇంటి,మీ ఆస్తి యొక్క నక్షా కొరకు రిజిస్ట్రేషన్ పత్రాలు, నీటి పన్ను, ఇంటి పన్ను, కరెంట్ బిల్లుపత్రాలువ ఖన్సిపల్అధికారులు అడిగినపుడు జిరాక్స్ కాపీలు ఇవ్వవాలిచింది గా వేములవాడ కమిషనర్ కోరారు.

## వివాహ, గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్‌లు



**రామగిరి, జూన్ 20 (ప్రజాజ్యోతి):** బేగంపేట గ్రామ సర్పంచ్ మంథని చంటి--కావ్య వివాహ వేడుక శనివారం సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, కలవచర్ల సర్పంచ్ రేండ్ల శారదా కుమారస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మంథనిలోని గంగాపురి రోడ్డులో రత్నాపూర్ రాంనగర్‌కు చెందిన ఎర్రవేన మధునమ్మ--గంగయ్య దంపతుల కుమారుడు అజయ్, సింధుజల వివాహ వేడుకలో పాల్గొన్నారు. అలాగే రాంనగర్‌కు చెందిన శ్రీనివాస్ గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# నీట్--2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### – జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో,జూన్ 20( ప్రజాజ్యోతి )**వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్--2026) నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఏడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 3,001 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి ఆయా కేంద్రాలకు ముఖ్య పర్యవేక్షకులు, నోడల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, జామర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులను కేంద్రాల నుంచి బయటకు అనుమతించబోమని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో ఆరోగ్య శాఖ సహకారంతో ప్రత్యేక సైకాలజికల్ సపోర్ట్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రాల సమీపంలో అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్ష నిర్వహించే గదుల్లో తగిన తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పించినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వెలుపల తల్లిదండ్రుల కోసం ప్రత్యేక వేచి ఉండే ప్రదేశాలు, టెంట్లు, తాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయ నున్నట్లు, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 163 అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్, ఇటీవల దిగిన రెండు పాస్‌పోర్ట్ సైజ్ రంగు ఫొటోలు, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఆహార పదార్థాలు, నీటి సీసాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాలెట్లు, చేతి గడియారాలు, కెమెరాలు, బెల్టులు, స్కేలు, పరీక్ష ప్యాడ్‌లు, క్యాలిక్యులేటర్లు తదితర వస్తువులకు పరీక్షా కేంద్రాల్లో అనుమతి ఉండదని తెలిపారు. పెన్నులను పరీక్షా కేంద్రంలోనే నిర్వాహకులు అందజేస్తారని, ఆభరణాలు, బూట్లు, భారీ దుస్తులు ధరించకుండా రావాలని సూచించారు. బయోమెట్రిక్ హాజరు ప్రక్రియ ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్ష ముగిసే వరకు కేంద్రాలను విడిచిపెట్టేందుకు అవకాశం ఉండదని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.

# నీట్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత

### – జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ కేఫ్‌ల మూసివేతకు ఆదేశాలు

### – కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం





**కరీంనగర్ క్రైం,జూన్ 20,ప్రజాజ్యోతి:** కరీంనగర్‌లో నేడు నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షల సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చెసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శనివారం అస్త్ర కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పరీక్షల నిర్వహణకు సంబంధించిన భద్రతా చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్ పరిధిలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, సుమారు 3,000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురికి మించి గుంపులుగా చేరడాన్ని నిషేధించినట్లు తెలిపారు. పరీక్ష సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ కేఫ్‌లను మూసివేయాలని ఆదేశించారు. అలాగే విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిబంధనల మేరకు అభ్యర్థులకు రెండంచెల తనిఖీ నిర్వహించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కేంద్రాల వద్ద వాహనాల రద్దీ లేకుండా చూడాలని ఆదేశించారు. నీట్ పరీక్షలో ఎలాంటి అవకతవకలు లేదా ఆటంకాలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయని సీపీ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏసీపీలు విజయకుమార్, యాదగిరిస్వామి, సతీష్, వెంకటస్వామి, సీఐలు, ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బేగంపేట సర్పంచ్ వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని సాయిరాం గార్డెన్‌లో శనివారం బేగంపేట గ్రామ సర్పంచ్ మంతెన చంటి--కావ్యల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి వధూవరులతో ఫోటోలు దిగారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

**– రోడ్లపై వర్షపు నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి..**

**– జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ బ్యూరో, జూన్ 20(ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు హాజరయ్యారు. రోడ్డు భద్రతా కమిటీ చైర్‌పర్సన్‌గా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్‌స్పాట్లను గుర్తించి, అక్కడ స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో వరద నీరు నిలిచే రహదారులపై ప్రత్యేక దృష్టి సారించి, నీటి పారుదల వ్యవస్థలను మెరుగుపరచాలని పేర్కొన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేసి, దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రమాదకర మలుపులు, కల్వర్టులు, వంతెనల వద్ద ప్రతిబింబించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, కల్వర్టులకు పసుపు రంగు వేయించి హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు. కరీంనగర్ నగరంలోని ప్రధాన రహదారులపై వీధి దీపాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వెలుతురు లేని ప్రాంతాల్లో అదనపు లైటింగ్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వర్షపు నీరు రోడ్లపై నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరచడంతో పాటు ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరింత బలోపేతం చేయాలని చెప్పారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, మానవ తప్పిదాలు, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీటుబెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాల వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో వర్షపు నీరు నిలిచే 16 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అలాగే పాఠశాలల పరిసరాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్ మాట్లాడుతూ, తీగలగుట్టపల్లి ఆర్‌ఓబీ వంతెన వద్ద రోడ్డు గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్ టౌన్ ఏసిపి వెంకటస్వామి ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం :సువిద్య పాఠశాల కరస్పాండెంట్

**జగిత్యాల టౌన్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** జగిత్యాల పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు (పోషకులు) ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ యోగా యొక్క విశిష్టతను వివరించారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, జ్ఞాపకశక్తి పెరుగుతాయని తెలిపారు. కండరాలు బలంగా తయారై, మనిషి నిత్యం ఉత్సాహంగా ఉంటాడని పేర్కొన్నారు. నిరంతరం యోగా సాధన చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని, ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరమే రాకుండా ఆయుష్షు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని, వాటి నుంచి ఉపశమనం పొందడానికి యోగా ఒక్కటే సరైన మార్గమని ఆయన సూచించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగా యొక్క గొప్పతనాన్ని, దాని ద్వారా లభించే మేధోసంపత్తిని ప్రపంచానికి చాటిచెప్పారని కొనియాడారు. ప్రపంచ దేశాల అధినేతలకు యోగ విశిష్టతను తెలియజేసి, దీనికి అంతర్జాతీయ ఖ్యాతి



తీసుకురావడంతోనే నేడు ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి.

**– ఆర్డిఓ గంగయ్య సూచన.**



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 20 (ప్రజా జ్యోతి)** ఎన్నికల నియమ నిబంధనల సూచన మేరకు సర్ సర్వేను బి ఎల్ వో లు పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డిఓ గంగయ్య సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల మోడల్ స్కూల్లో శనివారం రోజున సర్వేపై బిఎల్ఓ లకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాపల్లి రాముడు. ఆర్ ఐ వినోద్. రెవెన్యూ సిబ్బంది . బిఎల్వోలు. తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో ఆహార భద్రత అధికారుల ఆకస్మిక తనిఖీలు



**చిగురుమామిడి, జూన్ 20, ప్రజా జ్యోతి** చిగురు మామిడి మండలంలో నిఇందుర్తి గ్రామంలో ఆహార భద్రత అధికారులు శుక్ర వారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందుర్తి గ్రామంలోని రాజస్థాన్ స్వీట్ హౌస్, గాయత్రి, భరద్వాజ్ కిరాణ షాపులను పరిశీలించి ఆహార పదార్థాల నాణ్యత లేని అల్లం పేస్ట్ లు , గడువు ముగిసిన బిస్కెట్ ప్యాకెట్స్ ,గులాబ్ జామ్ ,చిప్స్ ప్యాకెట్స్ నిల్వ ఉంచిన పదార్థాలు లభ్యమయ్యాయి , ఇలాంటి గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించడం పై అధికారులు దుకాణా దారులపై తీవ్రంగా మండి పడ్డారు . అవసరమైన రికార్డులు, లైసెన్సులు, ఆహార భద్రత నిబంధనల అమలుపై కూడా అధికారులు ఆరా తీశారు. ఏ ఒక్క కిరాణా షాపు కీ లైసెన్స్ లు లేవని వెంటనే లైసెన్స్ లు ఎఫ్. ఎస్ ఎస్ ఏ ఐ. తీసుకోవాలని దుకాణదారులను ఆహార భద్రత అధికారి అంకిత్ రెడ్డి హెచ్చరించారు. గడువు ముగిసిన లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించరాదని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ఆహార పదార్థాల నాణ్యతపై అనుమానాలు ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆహార భద్రత అధికారులు తెలిపారు.

## టీపీయూఎస్ సభ్యత్వ అభియాన్ దివాస్ ఘనంగా నిర్వహణ

**మేడిపల్లి జూన్ 20 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండలంలోని కొండాపూర్ పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సభ్యత్వ అభియాన్ దివాస్ కార్యక్రమాన్ని టీపీయూఎస్ మేడిపల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అకాడమిక్ కో-కన్వీనర్ మల్హాల్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తున్న ఏకైక సంఘం టీపీయూఎస్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే పీఆర్సీ అమలు చేయాలని, సీపీఎస్ (నూతన పెన్షన్ విధానం)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకతి లింగారెడ్డి, జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజేందర్, మండల అధ్యక్షుడు మునీందర్, ప్రధాన కార్యదర్శి న్యాలం వెంకటేష్, వేణుగోపాల్, మహిళా కార్యదర్శి రోజారాణి, కార్యదర్శి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.